
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 120 | హైదరాబాద్ | శుక్రవారం | 12 -01 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంలో విఫలమయ్యాం

### పనుల మీద కంటే ప్రచారం మీద దృష్టి పెడితే గెలిచేవాళ్లం.. కెటిఆర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ అబద్ధాల ముందు మన పార్టీ అభివృద్ధి ఓడిపోయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. మనం పనుల కంటే ప్రచారంపై ఫోకస్ చేసి ఉంటే గెలిచేవాళ్లమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని నమ్మి గొప్పగా పని చేసిన నేతలను కూడా ప్రజలు తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో తాము ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రచారం చేశారని కానీ ఆరు లక్షలకు పైగా ఇచ్చామని వెల్లడించారు.దేశంలో అత్యధిక ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు వేతనాలను 73 శాతం వరకు పెంచామన్నారు. 29 లక్షల పెన్షన్లను 46 లక్షలకు పెంచినట్లు తెలిపారు. అయితే వీటిని చెప్పుకోవడంలో విఫలమయ్యామన్నారు. బిఆర్ఎస్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినప్పటికీ ప్రజలను ఎప్పుడూ క్యూలైన్లలో నిలబెట్టలేదన్నారు. బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల సౌకర్యం కోసం చూసిందే తప్ప రాజకీయ ప్రయోజనం కోసం ఆలోచించలేదన్నారు. అయినా ప్రజలు తమను పూర్తిగా తిరస్కరించలేదన్నారు. మూడోవంతు వివరాలు 2లో



## రేవంత్ రెడ్డితో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం భేటీ

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం భేటీ అయ్యింది. అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం డాక్టర్ డొమినిక్ మావో నేతృత్వంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 7వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రోగ్రాం ఫర్ సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్డ్ లీడర్‌షిప్ (పిఎస్ఐఎల్-24) కార్యక్రమం గురించి సిఎం రేవంత్‌కు వారు వివరించారు. పేద విద్యార్థుల కోసం రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఏడాదిపాటు విద్య కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందాన్ని సిఎం కోరారు.జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సహకారంతో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం 40 ప్రభుత్వ పాఠశాలల్లోని 100 మంది 10 నుంచి 12వ తరగతి విద్యార్థులకు, 33 జిల్లాల నుంచి ఉన్నత పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులకు 5 రోజులపాటు సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్ లీడర్‌షిప్ (పిఎస్ఐఎల్-24) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అధ్యాపకులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఎంఎస్ షెఫాలీ ప్రకాష్, డాక్టర్ ఎండి రైట్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కి 21 మంది కౌన్సిలర్లు రాజీనామా!



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బెల్లంపల్లిలో 21 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ కి మూకుమ్మడిగా రాజీనామాలు చేయడం కలకలం రేపుతోంది. అయితే 19 మంది సంతకాలు చేసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్‌కి రాజీనామా లేఖ ని పంపించారట సంతకాలు చేయనప్పటికీ వైస్ చైర్మన్ సుదర్శన్‌తోపాటు 14వ వార్డు కౌన్సిలర్ బొడ్డు నారాయణ సైతం రాజీనామాకి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.కాగా, వారం క్రితం బిఆర్ఎస్ చెందిన 18 మంది కౌన్సిలర్లు బస్సు లో శిబిరానికి తరలి వెళ్లారు. అప్పటినుండి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పట్టించుకోవట్లేదు అని ఆరోపించారు. వాళ్ళందరూ కూడా రాజీనామా నిర్ణయానికి వచ్చారు శుక్రవారం అవిశ్వాస తీర్మానం పై సమావేశం జరగాలి. బెల్లంపల్లి లో మొత్తం 34 వార్డులు ఉన్నాయి. వీళ్లల్లో ఒక వార్డ్ కౌన్సిలర్ గతంలో మృతి చెందారు ప్రస్తుతం కాంగ్రెస్‌కి 11 మంది, బిజెపికి ఒకరు సపోర్ట్ ఇస్తున్నారు. బిఆర్ఎస్‌కు చందు 21 మంది రాజీనామా చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిపోయింది.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి: బండి సంజయ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్/కరీంనగర్ :** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తోందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన 3 కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిందని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇపుడు అందుకు భిన్నంగా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంపైనే జ్యుడీషియల్ విచారణ కోరడం సిగ్గు చేటన్నారు. బిఆర్ఎస్ నేతల అవినీతిని కాపాడేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారా? అని ప్రశ్నించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం కోరితే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సిబిఐ విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ చెప్పిందని అన్నారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణ ఎందుకు జరిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ కోరాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజలకు మేలు జరిగే విషయంలో కాంగ్రెస్‌కి పూర్తిగా సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

### అయోధ్య రామయ్య అందరికీ దేవుడు

అయోధ్య రామయ్య అందరికీ దేవుడని అన్నారు. ప్రతీ భారతీయుడు రాముడి విగ్రహ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రామ మందిర నిర్మాణం బిజెపికి సంబంధించిన కార్యక్రమం కానేకాదని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు బహిష్కరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రామ మందిర నిర్మాణానికి సానుకూలమా? వ్యతిరేకమా? అన్నది స్పష్టం చేయాలన్నారు. పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు తగదు అన్నారు. అయోధ్య నుండి శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ వెళుతున్నాయని అన్నారు.

## ఢిల్లీ పయనమైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుంచి ఢిల్లీ బయలుదేరారు. ఈ రోజు మధ్యాహ్నం ఏఐసీసీ అధ్వర్యంలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల కో-ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొననున్నారు . ఇక ఈరోజు రాత్రికి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. కాగా రానున్న లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది.ఇందులో భాగంగానే.. లోక్ సభ ఎన్నికల సన్నద్ధతపై ఏఐసీసీలో ఇవాళ కీలక సమావేశం నిర్వహించనుంది. లోక్ సభ కోఆర్డినేటర్లతో సమావేశం కానున్నారు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ. తెలంగాణ లో 17 లోక్ సభ స్థానాలకు 13 మంది కో ఆర్డినేటర్లను నియమించింది కాంగ్రెస్ అధిష్టానం. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు రెండేసి లోక్ సభ స్థానాలకు కో ఆర్డినేటర్లుగా నియమించింది ఎఐసిసి. ఇక ఇవాళ మధ్యాహ్నం మూడు గంటలకు ఎఐసిసి లో సమావేశం జరుగనుంది.

## 29న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్...

### - 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ - పోలింగ్ ముగిసిన తరువాత ఫలితాలు

### - నోటిఫికేషన్ విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎమ్మెల్యే కోటాకు చెందిన ఈ సీట్లకు ఈ నెల 29 న పోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 18 వరకు నామినేషన్లు స్వీకరించి, 19న పరిశీలన, 22 వరకు ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపింది.29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. పోలింగ్ ముగిసిన తర్వాత సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో ఖాళీ ఏర్పడిన ఆ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ఇసి నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా, అసెంబ్లీలో బలాబలాల ఆధారంగా ఈ రెండు స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ నుంచి మైనార్టీ కోటాలో ఆశావహులు వీరేనా!

**తెలంగాణ వీణ/ హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన 2 ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక సీటును మైనార్టీలకు కేటాయించాలని కాంగ్రెస్ భావిస్తోందని సమాచారం. మైనారిటీ కోటాలో మస్కతీ డైరీ యాజమాని అలీ మస్కతి,విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్ పేర్లు ఉన్నాయి. అదేవిధంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్‌లు పోటీలో ఉన్నారు. కాగా.. రెండుఎమ్మెల్సీస్థానాలుకాంగ్రెస్‌ఖాతాలో చేరే అవకాశాలున్నాయి.

## చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంలో విఫలమయ్యాం

(మొదటి పేజీ తరువాయి)

సీట్లను గెలుచుకున్నామని గుర్తు చేశారు. 14 స్థానాల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయామన్నారు. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్‌కు ఓట్ల తేడా కేవలం 1.85 శాతమేనని చెప్పారు.స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ లోక్ సభ వరకు బిఆర్ఎస్‌కు బలమైన నాయకత్వం ఉందని కెటిఆర్ అన్నారు. అన్నింటికి మించి మనకు కెసిఆర్ వంటి నేత ఉన్నారని పేర్కొన్నారు. ఎవరూ నిరుత్సాహపడవద్దని అందరినీ కలుపుకొని ముందుకు సాగుదామని పార్టీ శ్రేణులకు సూచించారు. అన్ని వర్గాలకు దగ్గరయ్యేలా కార్యక్రమాలను చేపడదామని తెలిపారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు పోడు పట్టాల పంపిణీ సహా అనేక పథకాలు అందించినా ఆ ప్రాంతాల్లో ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వలేదన్నారు.

## శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీను బాబు

**-యువత క్రీడల్లో,సేవ కార్యక్రమాల్లో ముందుండాలి: దుద్దిళ్ల శ్రీను బాబు**



**తెలంగాణ వీణ/మంథని:** మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపి ప్రారంభించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.యువత క్రీడలు,సేవ కార్యక్రమాల్లో ముందుండాలి. క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి దోహదపడతాయి.గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని చక్కని ఆట తీరును కనబరచాలన్నారు. క్రికెట్ టోర్నీ విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి తరం యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచిపేరు ప్రఖ్యాతలుతీసుకురావాలనిశ్రీను బాబు ఆకాంక్షించారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ క్లీనెస్ట్ సిటీగా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం



**తెలంగాణ వీణ/సిద్దిపేట :** హుస్నాబాద్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ -2023లో భాగంగా భారతదేశంలోని అన్ని పట్టణాలతో పోటీ పడగా దక్షిణ భారతదేశంలోని 15000 - 25000 లోపు జనాభా గల పట్టణాల్లో హుస్నాబాద్ మున్సిపాలిటీ "క్లీనెస్ట్ సిటీ" 3 వ స్థానం ఎంపిక కావడం పట్ల రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం హర్షం వ్యక్తం చేశారు...హుస్నాబాద్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎంపిక కావడం ఇది మూడోసారి కావడం గమనర్హం అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో క్లీనెస్ట్ సిటీ గా ఎంపిక కావడంలో భాగస్వామ్యం అయిన గౌరవ చైర్మన్ ,వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు ,కో అప్షన్ సభ్యులు,అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినదించారు. భవిష్యత్‌లో హుస్నాబాద్ మున్సిపాలిటీ మరెన్నో అవార్డులు సాధించాలని మంత్రి పొన్నం ఆకాంక్షించారు.

## కెటిఆర్‌ను కలిసిన శ్రీకాంత్‌చారి తల్లి కాసోజు శంకరమ్మ

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి తల్లి కాసోజు శంకరమ్మ గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిశారు. కెటిఆర్‌ను కలిసిన ఆమె తన మనవరాలి పుట్టినరోజు వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకరమ్మ కెటిఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి తదితర పార్టీల నేతలతో కలిసి భోజనం చేశారు. శ్రీకాంత్ చారి డిసెంబర్ 2009లో కొత్త రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ తనను తాను నిప్పంటించుకున్నాడు. కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.



# ధరణిలో 119 లోపాలు గుర్తించిన కమిటీ..

**- భూసమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్టాప్‌వేర్ అవసరం - రెవెన్యూ అధికారులకు చట్టబద్ధతతో కూడిన అధికారాలు ఇవ్వాలి - న్యాయస్థానం వెళ్లకుండా రెవెన్యూ శాఖ పరిష్కారం చూపాలి - సచివాలయంలో మొదటి సమావేశం నిర్వహించిన ధరణి కమిటీ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసేందుకు ఇటీవల ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈకమిటీ సభ్యులు కోదండ రెడ్డి, లచ్చి రెడ్డి, సునీల్ రెడ్డి మొదటి సమావేశం గురువారం డా. బిఆర్. అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు ధరణిలో ఇప్పటి వరకు 119 లోపాల ఉన్నట్లు గుర్తించి వాటి పరిష్కారం కోసం పటిష్ట మైన ధరణి సాఫ్ట్ వేర్ అవసరమని గుర్తించారు.ఆర్వో యాక్ట్ ఉన్నప్పటికీ స్పష్టమైన గైడ్ లైన్స్, ప్రోటోకాల్ చట్టబద్ధమైన అధికారాలు ఇవ్వకపోవడంతో భూ సమస్యలు వస్తున్నాయని కమిటీ గుర్తించింది. రెవెన్యూ శాఖలో సరైన బిజినెస్ రూల్స్ రూపొందించక పోవడంతో అధికారులు అయోమయానికి గురై రైతులకు సమస్యల పరిష్కారం చూపలేకపోయారని, అధికార




వికేంద్రీకరణ లేకపోవడంతో సమస్య ఉత్పన్నం అయినప్పుడు కోర్టును ఆశ్రయించే దుస్థితి నెలకొంది. ఇక నుంచి భూ సమస్యలు వస్తే అధికార వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉందనే విషయాలను గుర్తించినట్లు తెలిసింది. మండల స్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్‌డిఓ, జిల్లా స్థాయిలో కలెక్టర్, రాష్ట్ర స్థాయిల్లో సిసిఎల్ అధికారులకు మార్గదర్శకాలు విడుదల చేసేందుకు విధివిధానాలపై దరణి కమిటీ చర్చించింది. ఈనెల 17న మరోసారి ధరణి కమిటీ సమావేశం కానుందని సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, లచ్చి రెడ్డిలు మాట్లాడుతూ ధరణి సమస్యలపై మొదటిసారి కమిటీ సమావేశం నిర్వహించామని, దీనిలో రైతుల భూసమస్యలు, వాటిని పరిష్కారిచేందుకు కావాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యుపిఏ హయాంలోనే దేశ వ్యాపంగా భూసర్వే చేసేందుకు నిర్ణయం తీసుకుని అన్ని రాష్ట్రాల్లో సర్వే చేసినట్లు, ఒక తెలంగాణలో మాత్రమే జరగలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2017లో కెసిఆర్ ప్రభుత్వం భూ ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడంతో లక్షలాదిమంది రైతులు భూమి హక్కులు కోల్పోయారని, ప్రభుత్వానికి, అధికారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో చాలా మంది అన్నదాతలు ఆత్మహత్య చేస్తుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిఎం రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో ధరణిపై పోరాటం చేశారని, అప్పట్లో అనేక మంది నిపుణులతో సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో రైతులకు భూసమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. అదే విధంగా సిసిఎల్ఏ కార్యాలయంలో ధరణి కమిటీకి ప్రత్యేక కార్యాలయం కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా రైతులకు సమస్యలుంటే వాటిని కమిటీ చర్చి పరిష్కారించేందుకు కృషి చేస్తుందన్నారు. అనంతరం భూచట్టాల నిపుణులు సునీల్ వివరిస్తూ ధరణి కమిటీ పరిష్కారం చూపేందుకే నిరిష్ట కాలపరిమితి లేదని రైతులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు రెవెన్యూ అధికారులకు సూచనలు, సలహాలు చేస్తామని, అవసరమైతే పలు గ్రామాలకు వెళ్లి పరిష్కారించేందుకు చొరవ చూపుతామని పేర్కొన్నారు.

# మళ్లీ టీఆర్ఎస్‌గా మారనున్న బిఆర్ఎస్..

**- కెటిఆర్‌కు కడియం సూచన...**
**- పేరులోంచి తెలంగాణను తొలగించడం వల్ల ప్రజలకు దూరమైందన్న భావన**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని భావించి తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)ని భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్చి తెలంగాణ అస్థిత్వాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ తిరిగి టిఆర్ఎస్‌గా మారబోతోందా? బిఆర్ఎస్ పేరుతో ఎన్నికల్లోకి వెళ్లి బొక్కబోర్లా పడిన పార్టీ తిరిగి పూర్వపేరుకు వెళ్లడం ద్వారా ప్రజలకు తిరిగి దగ్గరవ్వాలని భావిస్తోందా? ఆ పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి వ్యాఖ్యలు చూస్తుంటే అవననే అనిపిస్తోంది.నిన్న తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ సమక్షంలో కడియం ఈ విషయానికి సంబంధించి వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. పార్టీలో తెలంగాణను తీసేసి భారత్‌ను చేర్చడం వల్ల బిఆర్ఎస్ తమది కాదన్న భావన ప్రజల్లోకి వెళ్లిందని, ఒకటిరెండు శాతంమంది ప్రజలు అలా భావించి దూరమై ఉంటారని భావిస్తున్నారు. వారిని తిరిగి ఆకర్షించాలంటే పార్టీ పేరును మార్చడం తప్ప మరోమార్గం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.అంతేకాదు, ఎక్కువమంది కార్యకర్తలు కూడా అదే అభిప్రాయపడుతున్నట్టు కడియం చెప్పినట్టు సమాచారం. ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఏవైనా ఉంటే ఆ విషయాన్ని ఎంపీ వినోద్‌కుమార్‌కు విడిచిపెట్టాలని కూడా సూచించినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధినేత కెసిఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లి చర్చించాలని కడియం




సూచించినట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# ఈ-శ్రమ్‌లో ఈ ఏడాది కోటి మంది లక్ష్యం

**- 2023 ఏడాదిలో చేరింది 43 లక్షల మందే**
**- కార్మిక శాఖ అధికార వర్గాల వెల్లడి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** కొత్త సంవత్సరం.. కొత్త ప్రభుత్వం .. అందురూ అనుకుంటున్నట్లే సరికొత్త ఆలోచనా విధానంలో పాలకులు ముందుకు వెళ్తున్న క్రమంలో కార్మిక శాఖకు ఎస్. కృష్ణ ఆదిత్య ఐఏఎస్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఉన్న అహ్మద్ నదీమ్ స్థానంలో కొత్త బాస్ రావడంతో ఆ శాఖ అధికారులు మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించనున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా పక్కాగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు ఈ శ్రమ్ నే తీసుకుంటే 2023 ఏడాది డిసెంబర్ ముగింపు వరకు దాదాపు 43 లక్షల మంది మాత్రమే ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్‌ను నమోదు చేసుకున్నారు. గత 2023లోనే కోటి మంది వరకు చేర్చాలనుకున్నా.. వివిధ కారణాల వల్ల ఈ సంఖ్య అరకోటి లోపే పరిమితం అయిపోయింది. అయితే ఈ కొత్త సంవత్సరం అయినా అనుకున్నట్లుగా కోటికి చేరుస్తామని ఆ శాఖ అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ-శ్రమ్ పేరిట కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వెబ్ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియను కొత్త సర్కారు వేగవంతం చేసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం నుండి ఇప్పటి వరకు 43 లక్షల 6 వేల 188 మంది కార్మికులు చేరారు. ఈ సంఖ్యను 2024లో అయినా కోటికి చేరుస్తామని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ-శ్రమ్ లో పేర్లు నమోదు చేసుకున్న వారికి వచ్చే కార్డు ద్వారా కలిగే లబ్ధికి కార్మికులకు ఆ శాఖ





వివరిస్తోంది. ఈ-శ్రమ్ లో చేరిన ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను ఇవ్వనున్నారు. ఒక వేళ ఈ కార్డు గనుక ఉంటే ప్రభుత్వం కార్మికులకు అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలతో పాటు వివిధ సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి. నిజానికి ఈ- శ్రమ్ పోర్టల్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు 43 లక్షల 6 వేల 188 మంది ఈ- శ్రమ్ పోర్టల్ లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న నేపథ్యంలో ఏదైని పరిస్థితుల్లో ఆయా కార్మికుడు మరణించినా, లేదా గాయపడినా ఈ డేటాబేస్‌నే ప్రామాణికంగా తీసుకుని వారికి ప్రభుత్వ పరంగా సహాయం అందించనున్నారు.

### ఈ-శ్రమ్‌లోకి ఏ జిల్లా నుండి ఎంత మంది

హైదరాబాద్ జిల్లా నుండి 3,29,725, రంగారెడ్డి జిల్లా నుండి 3,18,092, ఖమ్మం జిల్లా నుండి 2,03,348, నల్గొండ జిల్లా నుండి 1, 99,729, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 1,75,773, కరీంనగర్ జిల్లా నుండి 1,64,398, మహబూబ్‌నగర్ జిల్లా నుండి 1,55,611, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి 1,51,033, కామారెడ్డి జిల్లా నుండి 1,50,716, సంగారెడ్డి జిల్లా నుండి 1,49,464, హన్మకొండ జిల్లా నుండి 141797, జగిత్యాల జిల్లా నుండి 1,30,299, ఆదిలాబాద్ జిల్లా నుండి 1,29,254, సూర్యాపేట జిల్లా నుండి 1,26,927, మహబూబాబాద్ జిల్లా నుండి 1,25,275, వరంగల్ జిల్లా నుండి 1,23,012, నిజామాబాద్ జిల్లా నుండి 1,21,631, సిద్దిపేట జిల్లా నుండి1,19,931, పెద్దపల్లి జిల్లా నుండి 1,15,387, మంచిర్యాల జిల్లా నుండి 1,07,930, జోగులాంబ గద్వాల జిల్లా నుండి 1,05,553, నాగర్ కర్నూలు జిల్లా నుండి 97,970, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 96,361, నిర్మల్ జిల్లా నుండి 94,551, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 91,299 వికారాబాద్ జిల్లా నుండి 91,299 వనపర్తి జిల్లా నుండి 88,035, మెదక్ జిల్లా నుండి 86,314 నారాయణపేట జిల్లా నుండి 71,112 , రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి 66,547 జనగామ జిల్లా నుండి 64,107 , కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 59,071 , ములుగు జిల్లా నుండి 52,041 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అత్యధికంగా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో హైదరాబాద్ జిల్లా వాసులే అత్యధికంగా ఉన్నారు. ఈ జిల్లాలో 3 లక్షల29 వేల 725 మంది, కాగా అత్యల్పంగా ములుగు జిల్లా నుండి 52 లక్షల 41 మంది మాత్రమే తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం గమనార్హం.

# 22న అయోధ్యకు అద్వానీ: విహెచ్‌పి

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ కురువృద్ధ నాయకుడు, అయోధ్య రామాలయ ఉద్యమ సారథి ఎల్‌కె అద్వానీ జనవరి 22న అయోధ్యలో జరగనున్న రామాలయ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొంటారని విశ్వ హిందూ పరిషద్ అధ్యోఉడు అలోక కుమార్ గురువారం వెల్లడించారు. అయితే పార్టీకి చెందిన మరో సీనియర్ నాయకుడు మురళీ మనోహర్ జోషి ఈ కార్యక్రమానికి హాజరు కావడంపై ఇంకా స్పష్టత రాలేదు.అయోధ్యకు తాను వస్తానని అద్వానీ తెలిపారని, అవసరమైతే ఆయన కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తామని కుమార్ తెలిపారు. తాను కూడా రావడానికి ప్రయత్నిస్తానని మురళీ మనోహర్ జోసి తెలిపారని ఆయన వివరించారు. 96 సంవత్సరాల అద్వానీ బిజెపి వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 1990 దశకం ప్రారంభంలో జరిగిన రామాలయ ఉద్యమంలో అద్వానీ, జోషి కీలక పాత్ర పోషించారు. మురళీ మనోహర్ జోషి కూడా బిజెపి వ్యవస్థాపక సభ్యులలో ఒకరు.



## గోపాలపురం గుడిసెల కూల్చివేత దుర్మార్గం

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హనుమకొండ మండలం గోపాలపురం చెరువుశిఖం లో 2 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పెదలపై జనవరి 10న అర్ధరాత్రి 1 గంటకు 500 మంది పోలీసులను వెంటబెట్టుకొని జిల్లా అధికార యంత్రాంగం బుల్డోజర్లు, ప్రొక్లైనర్ల తో గుడిసెలను కొల్చివేస్తు పేదలని భయాభ్రాంతులకు గురిచేసి విధ్వంసాన్ని సృష్టించడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు. గోపాలపురం గుడిసెలను కూల్చివేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆర్ట్స్ %ఽ% సైన్స్ ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గుడిసెవాసులపై ప్రభుత్వ దమణఖాండను ఖండించాలని పోలీస్ జులుం నశించాలని సిపిఎం జిందాబాద్ గుడిసెవాసుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పక్క ఇండ్లు ఇవ్వక ఇంటి స్థలం లేక వెలది మంది ప్రజలు చూసి చూసి విసిగిపోయి నగరంలో అనేక కేంద్రాలలో ప్రభుత్వ భూములలో గత 2 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు గత ప్రభుత్వం ఆదుకోకపోవడంతో ప్రజలు బిఆరెస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ కు పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు లేని వారందరికీ పక్క ఇండ్లు ఇస్తామని ఇచ్చిన హామీని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే నెల రోజులు తిరగకుండానే పేద గుడిసెవాసులపై ప్రభుత్వం దమణఖాండను ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సుదర్శన్ రావు పేర్కొన్నారు.గోపాలపురం చెరువు లో 22 ఎకరాలు భూమి ఉండగా అందులో 12 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారాలు రాజకీయ నాయకులు యదేచ్చగా అమ్ముకున్న పట్టించుకోని అధిక్కార యంత్రాంగం నిలువ నీడలేని పెదాలు గుడిసెలు వేసుకొంటే వారిపై పోలీస్ ప్రతాపం చూపడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానం మేరకు ఇండ్లు లేని పేదలకు ఇంటి పట్టా తో పాటు, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.లేకుంటే బిఅర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని ఆయన హెచ్చరించారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ నిన్నఅర్ధరాత్రి గుడిసెలను కూలుస్తుండగా అడ్డుకోబోయిన సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీఉప్పలయ్య తదితర జిల్లా నాయకులను గుడిసెవాసులను, మహిళలని చూడకుండా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు పేదలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని అన్నారు. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా జిల్లా కలెక్టర్ హామీ ధర్నా అనంతరం గుడిసెవాసుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కి అందచేశారు గోపాలపురం గుడిసెల కూల్చివేతపై కలెక్టర్ తో చర్చించగా వారు స్పందిస్తూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న గొడుగు వెంకట్ జి రాములు డితిరుపతి మంద సంపత్ జిల్లా నాయకులు నోముల కిషోర్ జయశ్రీ ఓ సాంబయ్య వల్లెపు రాజు కె కుమార్ అశోక్ యాకయ్య వెంకటయ్య లింగమూర్తి మల్లయ్య కొమురెల్లి ఎం రమ ఉమా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ నియామకం



**తెలంగాణ వీణ/ఓయూ:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో ఎమ్ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ నేతృత్వంలో యూనివర్సిటీ మాదిగ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని నియమించి నియామక పత్రాలు అందజేశారు.నూతన కమిటీ అధ్యక్షులు గా మంద రాజు మాదిగ,అధికార ప్రతినిధి గా లింగంపల్లి దినేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శులు గా బొబ్బిలి నవీన్ మాదిగ,గుండాల రవితేజ మాదిగ, కొప్పు విష్ణు మాదిగ,ఉపాధ్యక్షులు గాసిద్ధి శ్రీకాంత్ మాదిగ,మంద తిరుపతి మాదిగ,బైకాడి ప్రవీణ్ మాదిగ,రాంపోగు రిషి మాదిగ,కార్యదర్శులు గా గంగప్పగారి సింహాద్రి మాదిగ,ఈదుల దుర్గాప్రసాద్ మాదిగ,ములుగూరి అరుణ్ మాదిగ, దేవరపాగ నర్సింహ మాదిగ,సహాయ కార్యదర్శులు గాగుండ్ల నిఖిల్ మాదిగ,నీరుకంటి కాశీ మాదిగ,గబ్బెట రమేష్ మాదిగ, ప్రచార కార్యదర్శులు గా జూటూరు జాన్ మాదిగ,గడ్డం అశోక్ మాదిగ,కో ఆర్డినేటర్గా సునీల్ గవాస్కర్ మాదిగ,ఇంచార్జీ గా నలిమెల వంశీరాజ్ మాదిగను నియమించారు.

## ఆలయాల్లో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని బాపూజీ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న నల్ల పోచమ్మ దేవాలయం,పెద్ద తోకట్ట ముత్యాలమ్మ దేవాలయం, ఆరో వార్డు పరిధిలోని కట్ట మైసమ్మ దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,ముప్పిడి మధుకర్ హాజరై పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నదాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల అమావాస్య ని పురస్కరించుకుని అమ్మవారి ప్రసాదమును భక్తులకు వితరణ చేయడం సంతోషాన్నిస్తుందని అందుకు ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తున్నానని అన్నారు. దైవ కార్యములో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య ,రామారావు, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్ ,నరసింహ ,జాజుల క్రాంతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారుల ఉపాధికి ఊతం.. జగనన్న తోడు...

**- 8వ విడతలో 16,289 మంది లబ్దిదారులకు రూ. 17.23 కోట్లు వడ్డీ లేని రుణాలు...**

**- డిశంబరు, 2023 వరకు 26,339మంది లబ్దిదారులకు రూ. 66 లక్షలు వడ్డీరాయితీ ..**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్దిదారులకు ఒకోక్కరికి రూ.10 వేలు చొప్పున రూ. 17.23 కోట్లు లబ్దిదారుల ఖాతాలకు జమచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం జగనన్న తోడు పథకం 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించినవారికి సంబంధించిన వడ్డీ రాయితీని కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమచేసే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. అనంతరం చిరువ్యాపారులకు వడ్డీలేని రుణాలు, వడ్డీ రియింబర్స్ మెంట్ నమూనా చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారి ఉపాధికి ఊతంగా జగనన్న తోడు నిలుస్తోందన్నారు. జగనన్న తోడు పథకం 8వ విడత కింద జిల్లాలో 16,289 మంది లబ్దిదారులకు ఒకోక్కరికి రూ. 10 వేలు చొప్పున రూ. 17.23 కోట్లు లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 26,339 మంది లబ్దిదారులకు రూ. 65.62 లక్షలు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, మాట్లాడుతూ చిరువ్యాపారులు సాంప్రదాయ వృత్తులవారికి జగనన్నతోడు అపన్న హస్తంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారం చేసుకొనే వారికి ఈ పథకం కింద అండగా నిలుస్తోందని తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి వడ్డీలేని రుణాలు పొందవచ్చన్నారు. చిరువ్యాపారులు ఇతరులపై ఆధారపడి అధికవడ్డీల భారిన పడకుండా స్వయం ఉపాధితో వారి జీవించే విధంగా వడ్డీని ప్రభుత్వమే భరిస్తూ జగనన్న ప్రభుత్వం వారికి అండగా నిలబడుతూ అర్థిక భరోసా అందిస్తుందన్నారు.కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న తోడు ద్వారా అందిస్తువ్న రూ. 10 వేల రుణం ద్వారా చిరువ్యాపారుల్లో ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. చిరువ్యాపారులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నేరుగా ఈ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 1817 మంది లబ్దిదారులకు రూ. 1.93 కోట్లు రుణంగా అందించగా, వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 1092 మందికి రూ. 3.73 లక్షలు జమచేయడం జరిగిందన్నారు.

## ఏలూరులో ఘనంగా ప్రారంభమైన సామాజిక సమత సంకల్పం కార్యక్రమం

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్,పుస్తక ప్రదర్శన ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఈ నెల 19వ తేదీన విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంభేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించారు.వారందరూ ప్లెక్సీ బ్యానర్ పై డా. బి.ఆర్. అంభేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ప్లెక్సీ బ్యానర్ పై తమ సంతకాలు చేశారు. జడ్పీచైర్మన్ ఘంటా పద్మశ్రీ,జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డి ఆర్ వో యం.వేంకటేశ్వర్లు,డిప్యూటీ మేయర్లు నూకపాటి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, ఏ యం సి నెరుసు చిరంజీవి,అర్ డి వో ఎన్.ఎస్ కె. ఖాజవలీ,పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఉపయోగం

**- జిల్లా అడిషనల్ ఎస్పీ విజయబాబు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెంలోని స్థానిక క్రీడా మైదానంలో రాష్ట్ర చైనీస్ కుంపూ కరాటే అసోసియేషన్ ప్రతినిధి ఐ.ఆదినారాయణ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఇ.మొగిలి ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అసోసియేషన్ కమిటీ సభ్యులు కరాటేలో గత 20 సంవత్సరాల నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తు ఎన్నో వందల మందిని ప్రతిభవంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దడం జరిగిందని పలువురు పేర్కొన్నారు. ఎన్నో పథకాలు అవార్డులు గెలుపొంది జిల్లా కీర్తి చాటిన కాశిమల్ల పద్మను అసోసియేషన్ కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. చైనీస్ కుంపూ కరాటే అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కాశిమల్ల పద్మను జిల్లా అడిషనల్ ఎస్పి విజయబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ అనేది ప్రతి ఒక్కరికి ఉపయోగం ఉంటుందన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరూ ఈ కరాటేను నేర్చుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి, రాష్ట్ర చైనీస్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ ప్రతినిధి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఇ.మొగిలి, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక, జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి గమలాపురం సత్యనారాయణ, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, కోచ్ లు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి: డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు :** రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పిలుపిచారు. అన్ని దానలకన్నా రక్తదానం గొప్పదని ఈ విషయంలో యువత ముందుండాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖలు సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని యువతకు వివరించారు. అలాగే రక్తదాన శిభిరాన్ని పరిశీలించిసారు. 65 యూనిట్స్ వరకు రక్తదానం చేసిన ద్వామా కార్యాలయం సిబ్బంది, ఆర్.టి.సీ సిబ్బంది, రామచంద్ర, ఏలూరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులను డీపీఓ అభినందించారు. కార్యక్రమంలో ద్వామా పీడీ రాము, జిల్లా వైద్యాశాఖ అధికారి డా యం. నాగేశ్వరావు, డా వర ప్రసాద్ రావు, రెడ్ క్రాస్ కార్యదర్శి సీతారాం, పి.ఆర్.ఓ రమణ, డిపియం పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాలి పటాలు పంపిణీ చేస్తున్న జంపన ప్రతాప్




**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** సంక్రాంతిని పురస్కరించుకుని కంటోన్మెంట్ లో ని వివిధ బస్తీల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పిల్లలకు గాలి పటాలను పంపిణీ చేశారు. గురువారం ఒకటో వార్డు నేతాజీ నగర్, బాపూజీ నగర్, చిన్నతో కట్టతో పాటు ,మూడో వార్డు మడ్ ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు గాలి పటాలను పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ అంటేనే ప్రత్యేకమైనదని అందులో ను గాలిపటాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలే స్వయంగా సంక్రాంతి పండుగ సందర్భాల్లో కైట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నాయంటే వీటికి ఎంత ప్రాధాన్యత ఉందో తెలుసుకోవచ్చున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ షెడ్రిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ విగ్రహ ప్రతిష్టకు కాంగ్రెస్ పార్టీ హాజరు కావడం లేదు: టిపిసిసి నాయకులు నిరంజన్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఈనెల 22వ తేదీన జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్టకు కాంగ్రెస్ పార్టీ హాజరు కావడం లేదని టిపిసిసి నాయకులు నిరంజన్ పేర్కొన్నారు. గాంధీభవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది బిజెపి కార్యక్రమం అన్న విషయం యావత్ భారత దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీరామ భక్తులు కూడా దీనిని గమనిస్తున్నారని, ప్రపంచం మొత్తం మానవాళి కొలిచే దేవుడు శ్రీరామచంద్రుడు, కానీ, శ్రీరామచంద్రుడు బిజెపికి సంబంధించిన వ్యక్తి కాదని ఆయన పేర్కొన్నారు. శ్రీరామచంద్రుడు దేవుడైన మానవుడిలా జీవితాన్ని కొనసాగించి మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, అలాంటి ఆదర్శమూర్తిని స్వార్థ రాజకీయాల కోసం బిజెపి ఉపయోగించుకుంటుందని ఆయన ఆరోపించారు.


## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు....



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి భారతదేశంలో పునాది వేసిన ఏకైక వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్ అని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయంపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహానేత జీవిత చరిత్ర ఆయన సమాజానికి చేసిన సేవలను ప్రతిఒక్కరూ తెలుసుకోవల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి. నాయకులు ఘంటా ప్రసాదరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజవలి,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో అక్రమ కట్టడాలకు అడ్డగా మారిన జిహెచ్ఎంసి





**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులు కింది స్థాయి నుంచి పైసా అధికారుల వరకు ముడుపులు తీసుకుంటూ 100 ఫీట్లకున్న రోడ్ల ఉన్న బిల్డింగులకు పర్మిషన్ ఇస్తూ ముడు పులు చెల్లించుకుని ఏమి తెలియనట్టు అటువైపు వెళ్లకుండా చూసి చూడనట్టు వదిలేసి చేతులు దులుపుకుంటున్న మన అధి కారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా పైసా ఉన్నవానికి కొమ్ముకాస్తూ నామ మాత్రంగా పనిచేస్తూ ఉన్న అధికారులను చూసి ప్రజలు సిగ్గుపడే పరిస్థితి ఏర్పడింది, ఉప్పల్ నుండీ చిలక నగర్ పోయే దారిలో యదేచ్చగా అక్రమ కట్టడాలు జరుగుతున్న పట్టించుకోననె అధికారి లేడు, ఈ అక్ర మ కట్టడాలను చుట్టుపక్కల ఉన్న కాలనీ ప్రెసిడెంట్లు ఆదర్శ నగర్ సాయిరాం నగర్ కాలనీ గణేష్ నగర్ శ్రీనివాస హైట్స్ కావేరి నగర్ సెవెన్ హిల్స్ కాలనీ అందరం కలిసి ఈ అక్రమ కట్టడాలను ఆపడం జరిగింది, అక్రమ కట్టడాలు ఆపకుంటే జిహెచ్ఎంసిని ముట్టడిస్తామని అధికారులను నిల దీస్తామని అధికారుల ముందు బిటాయించి హెచ్చరించడం జరిగింది.

## ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష

**తెలంగాణ వీణ/ఓయూ:** ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగడమే కాకుండా విధులకు ఆటంకం కల్గించిన ఓ వ్యాపారికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది... ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అంజనేయులు కథనం ప్రకారం.. హబ్సిగూడ స్ట్రీట్ నెం.8లో ఫుట్పాత్లు, పార్కింగ్ ప్రాంతాల్లో కొందరు వ్యాపారాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారు. ఈ క్రమంలో నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు ఫుట్పాత్లపై వెలసిన వాటిని మంగళవారం తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో హబ్సిగూడకు చెందిన పుల్లగూర సూర్యనారాయణ (30) షాపు ముందు ఉన్న వస్తువులను కూడ తొలగిస్తుండగా పోలీసు సిబ్బందిపై ఆయన బూతు మాటలు తిడుతూ భీభత్సం సృష్టించాడు.వారు ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు గురువారం 8 ఎంఎం స్పెషల్ కోర్టులో సూర్యనారాయణను హాజరువరుచగా మెజిస్ట్రేట్ వద్మజ అతనికి రెండురోజులజైలుతో పాటు రూ.50 జరిమానా విధించారు.



## ఓటు నమోదుకు పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి

**- భద్రాద్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంకు జరుగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఓటరు నమోదుకు పట్టభద్రులు దరఖాస్తులు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం పట్టభద్రులు ఓటు హక్కు నమోదుపై ఐడిఓసి కార్యాలయంలో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరణ, పరిష్కారంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఓటర్ నమోదు గురించి ఓటర్లకు సహాయ రిటర్నింగ్ అధికారులు, డిసిగ్నేటెడ్ అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి వారం నియోజక వర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితా రూపకల్పనపై వివరించాలని అన్నారు.వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 లో ఫిబ్రవరి 6 వతేదిలోగా దరఖాస్తు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ చేస్తామని తెలిపారు. ముసాయిదా ఓటరు జాభితా ప్రకటన తదుపరి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు అబ్యంతరాలు స్వీకరిస్తామని, మార్చి 29వ తేదీ వరకు వచ్చిన అన్ని క్లెయిమ్స్ పరిష్కరించి, ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటరు జాభితా ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 1, 2023 అర్హత తేదీకి 3 సంవత్సరాల ముందు అనగా నవంబర్ 2, 2020 నాటికి ఓటరుగా నమోదయ్యే వ్యక్తులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. డిగ్రీ ఫలితాలు ప్రకటించిన తేదీ అనగా నవంబర్ 1, 2023 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పట్టభద్రులై ఉండాలని అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే ధృవీకరణతో దరఖాస్తు చేయాలని అన్నారు. చిరునామా కొరకు ఓటరు నమోదు ఫారంతో పాటు ఎపిక్ కార్డు, ఆదార్ కార్డు జిరాక్స్ ప్రతులు జతపరచాలని చెప్పారు. పట్టభద్రుల నూతన ఓటరు జాభితా తయారు చేస్తున్నందున గతంలో ఓటు హక్కు కలిగిన ఉన్న పట్ట భద్రులు సైతం తిరిగి నూతనంగా దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్ట భద్రుల నియోజక వర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటరు నమోదు చేయాలని అన్నారు. దరఖాస్తులు పటిష్ట భద్రపరచాలని సూచించారు. పట్ట భద్రులు ఓటు హక్కు నమోదుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో అవగాహన కల్పించాలని, ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక ఓటరు జాబితా రూపకల్పన ఎన్నికల సంఘం నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, డిఆర్వో రవీంద్రనాథ్, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా ప్రారంభమైన సామాజిక సమత సంకల్ప కార్యక్రమం



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్, పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఈ నెల 19వ తేదీన విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంభేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్లెక్సీ బ్యానర్ పై డా. బి.ఆర్. అంభేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ప్లెక్సీ బ్యానర్ పై తమ సంతకాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డిఆర్వో యం.వేంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్లు నూకపాటి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, ఏ యం సి నెరుసు చిరంజీవి,అర్ డి వో ఎన్.ఎస్ కె. ఖాజవలీ,పలువురు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శన..



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. 19న అమరావతిలో స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహాక్రతువుల నేపద్యంలో సామాజిక సమత సంకల్పం పేరిట జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అందుబో బాగంగా ఏలూరు జిల్లాకలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో సాంఘీక సంక్షేమ శాఖ, జిల్లా సమాచార శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ జీవిత చరిత్రపై ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన ఫొటోలు, ఇతర ఘటనలకు సంబంధించిన ఛాయాచిత్రాలు సందర్శకులను ఆలోచింపచేశాయి. అదే విధంగా ఏలూరు నగరపాలక సంస్థ, ఇతరుల నుంచి సేకరించిన డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించి, అంబేద్కర్ రచించిన పలు పుస్తకాలతో కూడిన పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వీటిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి తిలకించారు. తొలుత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈఛాయాచిత్ర ప్రదర్శన తిలకించిన వారిలో జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డి ఆర్ వో యం.వేంకటేశ్వర్లు,డిప్యూటీ మేయర్లు నూకపాటి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, ఏ యం సి నెరుసు చిరంజీవి,అర్ డి వో ఎన్.ఎస్ కె. ఖాజవలీ,పలువురు దళిత నాయకులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జెడి జయప్రకాష్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, మెప్మా పిడి ఇమ్మానియేల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, మేతర అజేయ్ బాబు, మెండెం సంతోష్, నేతల రమేష్, పెరికే వరప్రసాద్, పొలిమేర హరికృష్ణ, దేవరకొండ వెంకటేశ్వర్లు, శ్యామ్, సర్వేశ్వరరావు తదితర దళితనాయకులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ల

## డా.బి.ఆర్. అంబేద్కర్ అందరి వాడు...ప్రపంచ దార్శనికుడు...



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ప్రపంచ దార్శనికులు డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తదితరులు సంతకాలు చేశారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వారు సంతకాలు చేశారు.జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహాక్రతువుల నేపద్యంలో సామాజిక సమత సంకల్పం పేరిట జిల్లాలో ఈనెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోజూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ దార్శనికుడైన డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వ లక్షణాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. కుల నిర్మూలనద్వారా మాత్రమే వ్యక్తి , సమాజ, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ఆచరణాత్మకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కృషి చేశారన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరూ కూడా డా .బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు.

## ఆడ పిల్లలకు రక్షణ అవసరం

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆద్వర్యంలో జిల్లా బాలల సంరక్షణా యూనిట్ వారు “బేటి బ చావో – బేటి పడావో” (ఆడపిల్లలను రక్షిద్దాం– ఆడపిల్లలను చదివిద్దాం) కార్యక్రమములో భాగముగా ఏలూరు రూరల్ మండలం, చోదిమెళ్ళ గ్రామంలో బాలల హక్కులు, చట్టాలు, సంక్షేమ పధకాలపై అవగాహనా కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో డి.సి.పి.ఓ శ్రీమతి సూర్య చక్ర వేణి గారు మాట్లాడుతూ, బాలల హక్కులు అయిన జీవించే, రక్షణ పొందే, పాల్గొనే, మరియు అభివృద్ధి చెందే హక్కులకు భంగం కలిగిస్తే చట్టం తీసుకునే శిక్ష ఖాయమని తెలిపారు. అలాగే గ్రామాల్లోని గ్రామస్థాయి కమిటీలు సమావేశాలను నిర్వహించుకుని ఎప్పటికప్పుడు బాలల సమస్యలను తెలుసుకుని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ కొర్డినటర్ వై.వి.రాజు గారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపదలో ఉంటే, అనగా తప్పిపోయిన లేదా ఇంటినుండి పారిపోయిన బాలలు, బాలలతో భిక్షాటన మరియు బాలకార్మికులు, బాలవివాహాలు మరియు బాలలపై అఘాయిత్యల వంటి వాటిపై అత్యవసర సేవా సంస్థ చైల్డ్ హెల్ప్ లైన్–1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. అలాగే చైల్డ్ రైట్స్ అద్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) కొర్డినేటర్ ఎస్.రవి బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లల తప్పనిసరిగా చదువును కొనసాగించాలని తెలిపారు, ఏ పరిస్థితులలోనైన పిల్లలు బడి మానివేస్తే వారిని గ్రామా సచివాలయ సిబ్బంది ఎడ్యుకేషన్ సెక్రటరీ గారు వారిని వెంటనే బడిలో చేర్పించడానికి తగు చెర్యలు తీసుకోవాలి మరియు అవసరమైతే వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ముందు హాజరు పరచి ఏదైనా వసతి గృహములో జాయిన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమములో కార్పొరేటర్ బి.విజయ్ కుమార్, సచివాలయం సిబ్బంది టి.డి.వి. ప్రసాద్, టి.వి.ప్రసాద్ , మహిళా సంరక్షణా కార్యదర్శి ఎస్.అమ్ములు తదితరులు పాల్గున్నారు.

## సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి పండుగ అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ, ఏలూరు జిల్లా ప్రభుత్వం యంత్రాంగం, హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఎ) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వైఎంహెచ్ఎ హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సంక్రాంతి సంబరాల్లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి , సాంప్రదాయాలకు నిలువుటద్దంగా కుటుంబ సమేతంగా కలిసి చేసుకునే ప్రత్యేకమైన సంక్రాంతి పండుగను నూతన సంవత్సరంలో మొదటి పండుగగా మూడు రోజులపాటు ఆనందోత్సహాలతో జరిగించుకోవడం ఆచారంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడటమే కాకుండా నేటి సమాజంలో యువతకు సంస్కృతి సాంప్రదాయాలపై మక్కువనుకూడా పెంచడానికి ఈ పండుగ దోహదం చేస్తుందని అన్నారు.సంక్రాంతి పండుగ ఏలూరులో రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిపించడం ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రజలందరికి సంక్రాంతి శుబాకాంక్షలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పాల్గొని భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల పండుగ ఆనందోత్సాహాలతో ప్రజలందరూ ప్రతి సంవత్సరం జరిపించుకోవడం జరుగుతుందని ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ పండుగ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పండుగ యొక్క ముఖ్యఉద్దేశ్యం భోగి భాగ్యం, సంక్రాంతి సంపద, కనుమ కలకాలం ఉండాలనే సదుద్దేశ్యంతో సంక్రాంతి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో ఆనందానిస్తుందని ఈ సందర్భంగా ఏలూరులో సంక్రాంతి ముందుగానే సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందానిచ్చిందని ప్రజలందరుకు సంక్రాంతి శుబాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులకు, కార్పోరేటర్లకు, కళాకారులకు సంక్రాంతి శుబాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ తెలుగు వారి సంస్కృతిక సంప్రదాయాలను ఆచరిస్తూ ప్రతి ఒక్కరికి మార్గదర్శకులు అవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాసరావు, నగర డిప్యూటీ మేయర్లు ఎన్.సుధీర్ బాబు,జి. శ్రీనివాస్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, సెట్ వెల్ సిఇఓ మెహరాజ్, నాట్యచార్య కేవివి సత్యనారాయణ,నగరపాలక సంస్థ కార్పోరేటర్లతో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటను, గంగిరెద్దులు, హరిదాసులు, సంక్రాంతి ముగ్గులు, గాలిపటాలు, తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించిన బాలలు, కోలాటం,తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి చేతులమీదుగా 10 మందికి విశిష్ట సాహిత్య పురస్కారాల కింద రూ. 10 వేల నగదుతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి తో సన్మానించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి భరత నాట్య ప్రదర్శన కళాకారులు, కవులు, సాహిత్యవేత్తలు, వివిధ కళారూపాల కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.



## సాయి బాబా సన్నిధిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మీర్ పేట్ హెచ్‌బి కాలనీ లో గల శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో పూజ కార్యక్రంలో భాగంగా గురువారం ఉదయం ఆయన ఆలయ నిత్య కైంకర్యంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి ఆలయ సందర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున చేసిన సన్మానానికి స్పందిస్తూ ఈ ఆలయంతో తమ కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం వుందని తెలిపారు. తన సోదరుడు బండారి రాజిరెడ్డి చొరవ వల్లనే ఈ ఆలయానికి సంబంధించి ఆలోచన సాకారమైందని, తన నియోజకవర్గపరిధిలోని ఈ ఆలయాన్ని ఓ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించేందుకు ఎలాంటి సహకారాన్నైనా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మిక చైతన్యంతోనే సమాజంలో శాంతిసామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. అందుకే ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి, ఆ హోదాలో తొలిసారి ఆలయాన్ని సందర్శించిన లక్ష్మారెడ్డి ని ఆలయ సంప్రదాయ మర్యాదలతో స్వాగతించి, పండితులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గొల్లురి అంజయ్య , బి ఆర్ ఎస్ నాయకుడు జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల ఆత్మబంధువు, హైమన్ డార్ఫ్

**- ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు**



**తెలంగాణ వీణ/ఓయూ:** ఆదివాసి ప్రజల ఆత్మబంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ అని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్సాగబోయిన పాపారావు అన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఆదివాసీ విద్యార్థి సంఘం %ూూఖ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు హాజరై హైమన్ డార్ఫ్ చిత్రపటానికి పూలమాలవేసిన వాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్ట్రేలియా దేశంలోని వియన్నా నగరంలో జన్మించిన ఆయన ఆదివాసుల జీవన విధానం, సాంస్కృతి సాంప్రదాయాలపై అధ్యయనం చేసేందుకు కొమరం భీం జిల్లా కెరిమిరి ప్రాంతంలోని మార్లవాయిలో నివాసం ఉంటూ తన జీవితాన్ని ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం %ూూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరివేని ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి బొచ్చు నరేష్, ఐపతి రావు, కోశాధికారి కల్తి వెంకన్న, నాయకులు సురేష్, కోరెంత సుగుణ, గడెం ప్రవీణ్, రేసు భావన, తొడసం శ్రీవాణి, పెందూరు సోనాలి వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డాక్టర్ బొమ్మెర సమ్మన్న, వర్షిత్ రెడ్డి, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## స్వయాం భు కళాబైరవ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ పై ఉండాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ డివిజన్లోని ఉప్పల్ బాగాయత్ లో శ్రీ శ్రీ స్వయాం భు కళాబైరవ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఆలయ అర్చకులు ఆదిత్య శర్మ చేత ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వాదం ఇప్పించారు, ఉప్పల్ డివిజన్లోని ఉప్పల్ బాగయత్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయాం భూ కాలభైరవుని ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజు స్వయం భూ కాలభైరవుని దర్శించుకోవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తుందని, ఆ కాలభైరవుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని వారు కోరారు,కార్యక్రమంలో ఉప్పల్ మరియు చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికసిత్ భారత సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** పరకాల మండల కేంద్రంలో నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప యాత్ర కి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు గుండెకారి విజయ రామారావు పాల్గొన్నారు. గురువారం రోజు పరకాల మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్, పరకాల మున్సిపల్ కమిషనర్ టి శేష ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో వివిధ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ రామారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను సమాజంలో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన వివిధ విభాగాల 18 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది అక్కడికక్కడే కేంద్ర ప్రభుత్వ పథకాలను వెనవెంటనే లబ్ధి చేకూరే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యం పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వం వికసిత భారత్ సంకల్ప్ యాత్ర అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందని అన్నారు. దేశంలోని అన్ని జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయితీలు పట్టణ స్థానిక సంస్థల మీదుగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కాచం గురుప్రసాద్ బిజెపి నాయకులు కందగట్ల సత్యనారాయణ దేవునూరి మేఘనాథ్ ఆర్ పి జయంత్ లాల్ మార్త బిక్షపతి బెజ్జంకి పూర్ణ చారి పిట్ట వీరస్వామి సిరంగి సతీష్ పాలకుర్తి తిరుపతి ప్రతాప్ స్థానిక ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌యుఎస్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో పతంగుల పంపిణీ**





**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. గురువారం హెచ్‌బి కాలనీ డివిజన్ తిరుమల్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగ పర్వదినాన్నిపురస్కరించుకొని డివిజన్ పరిధిలో యువకులు, బాలల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోతో ప్రత్యేకంగా పతంగులను ఎన్ ఎస్ యు ఐ ఉప్పల్ అధ్యక్షులు కిషోర్ తయారు చేయించారు. వీటిని గురువారము పరమేశ్వర్ రెడ్డి తిరుమల్ నగర్ కాలనీలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జలగం వెంకటేష్,సీతారాం రెడ్డి,పోలేపాక అంజయ్య ,వెంకట్ రెడ్డి , రాజేష్ ,విట్టల్ నాయక్ , లింగం ,మల్లికార్జున్ ,నవీన్ ,ఉదయ్ ,జెమినీ ,ఆకాష్ ,మహేష్ ,సమ్మయా ,రాజయ్య ,మల్లేష్ ,యాకుబ్ ,అఖిల్ పాల్గొన్నారు.

## విజయ నేత్రాలయ ఉచిత క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** శ్రీ శ్రీస్వయాం భు కళాభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో విజయ నేత్రాలయ ఐ హాస్పిటల్ వారి చేత కళ్ళ పరీక్ష క్యాంపు ఏర్పాటు చేశారు, ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని అన్నారు, డాక్టర్, సుష్మ,, మధుసూదన్ రెడ్డి,, మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 25 వ తారీఖున మా విజయ నేత్రాలయ ఐ హాస్పిటల్ ని ప్రారంభించడం జరిగిందని ఇలాంటి క్యాంపులు ముందు ముందు ఇంకా ఏర్పాటు చేస్తామని క్యాంపుకు వచ్చిన ప్రతి పేషంట్ కి ఉచితంగా కళ్లద్దాలు ఇస్తామని సర్జరీ అవసరమైన గా వారికి ఫీజులో 20 శాతం తగ్గించి ఇస్తామని అది క్యాంపుకు వచ్చిన వారికి మాత్రమే అని అన్నారు, ఆలయం అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొంటారని ఉద్దేశంతో ఫ్రీ చెకప్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగింది, సుమారు 300 పైగా ఫ్రీ క్యాంపుకు అటెండ్ అయినారని 150 మందికి గ్లాసెస్ ఇచ్చామని మిగతా వారికి మెడిసిన్ తో సహా సర్జరీ చేసుకునే వారికి 20% రాయితీ ఇస్తామని డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఓబన్న చిత్ర పటానికి నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి, పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు చిలుకానగర్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 1816 జనవరి 11న రాయలసీమలోని రేనాటి ప్రాంతంలో జన్మించారన్నారు. ఆ కాలంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా రేనాటి పాలేగాళ్లకు, కుంఫనీ(ఈస్ట్ ఇండియా కంపెనీని రేనాడులో అలా పిలిచే వారు) కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు.ఆ పోరాటాల్లో నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను పోషించారన్నారు.భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించారన్నారు.దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్నగా గుర్తు చేశారు. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వం సమాజం మార్చి పోవద్దు న్నారు.కార్యక్రమంలో చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,గుంజ సంతోష్ . వడ్డే తమ్మిశెట్టి శివకుమార్. దేవి శెట్టి నారాయణ. కుంచెం గంగాధర్. దండుగుల సంజయ్. జెట్టిపెట్టి భాను ప్రసాద్. వల్లెపు శాంతుకుమార్. వల్లెపు శ్యామ్.చిల్కానగర్ ఏడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి బాలరాజ్. చిల్కానగర్ నవోదయ వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట గణేష్. ప్రధాన కార్యదర్శి దండుగుల శంకర్ . ఉపాధ్యక్షులు పెద్దలు పల్లపు తిరుపతయ్య వల్లెపు పాపయ్య . దండగుల స్వామి . గండికోట సాంబయ్య. వల్లెపు సిద్ధులు. పల్లెపు సురేష్. కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు. ఉపద్యక్షులు ఏడ్ల అంజయ్య ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్. %ూా% బ్లోక్ యూత్ ప్రధాన కార్యదర్శి మండల అమర్.డివిజన్ యూత్ అధ్యక్షులు సత్యం. మైనారిటీ అధ్యక్షులు. మొయినుద్దీన్. సీనియర్ నాయకులు రాజేష్ ముదిరాజ్ పల్నాటి రమేష్. ఆడెపు ప్రేమలత. నందిగాం గీత. షహనాజ్.. ముఖ్య యూత్ కమిటీ సభ్యులు. గండికోట భరత్ కుమార్. వల్లపు శివ. దండుగుల సందీప్. వల్లెపు రాము. పల్లపు శివ. వల్లెపు రాజు. వరికుప్పల శివ. మక్కల శ్రీధర్. మక్కల ప్రవీణ్. కుంచెం రాజేష్. గండికోట ప్రవీణ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో టి.టి.డీ.సి బిల్డింగ్ గురువారం నిర్వహించిన మిని జాబ్ ఫెయర్ కు 89 యువత హాజరు అయి 28 మంది వివిధ కంపెనీలలో ఉపాధి పొందినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మిని జాబ్ ఫెయిర్ నందు, హెట్రో డ్రగ్స్, ఇన్నోవససోర్స్, పే.టి.యం ల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రంలో జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి మధు భూషణ్ , యంగ్ ప్రొఫిషన్ ప్రవీణ్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి కైకరపు ప్రవీణ్, స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ రాజరాజేశ్వరి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శ్యామ్, సునీల్ పాల్గొన్నారు.

## ఉప్పల్ న్యూ భరత్ నగర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ న్యూ భరత్ నగర్ భూలక్ష్మి దేవాలయం దెగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు .కార్యక్రమంలో కడిగా శేఖర్ ,సల్ల ప్రభాకర్ , లింగంపల్లి రామకృష్ణ,సుంకు శేఖర్రెడ్డి ,,వెంకటేష్ , పాలడుగు లక్ష్మణ్ ,సల్ల రాజేందర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,ముత్యం గారి రామ్ ,వేముల దుర్గ రెడ్డి రామ్ ,హరిశంకర్ ,ప్రభాకర్ ,సుధాకర్ శెట్టి శివయ్య , శామ్ ,సీను ,పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ లేటర్‌కి స్పందన

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ పంకజ**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ఉండే డ్రైనేజీలో కెమికల్ పైప్లైన్ కలపడం వల్ల కెమికల్ బ్లాస్ట్ అయ్యి దగ్గరలోని ఇండ్లలో తీవ్ర శబ్దంతో భయంతో ప్రజలు బయటికి రావడం జరిగింది విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి నిన్న జిహెచ్ ఎంసి కమిషనర్ రోనార్డ్ రాస్‌కి వినతిపత్రం అందజేశారు వెంటనే జాయింట్ కమిషనర్ (%జ%) పంకజ పొల్యూషన్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారు లు , పోలీస్ సిబ్బంది స్పందించి అక్కడికి వెళ్లి కెమికల్ విడుదల చేసిన కంపెనీ యాజమాన్యం మీద చర్యలు సంబంధిత అధికారులతో మాట్లాడి ఇళ్ల మధ్యలో ఇలా ఫ్యాక్టరీలు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కార్యాలయంనీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయం లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల డేటా ఎంట్రీ నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన మాట్లాడుతూ డేటా నీ ఎంట్రీ చేసేటప్పుడు తప్పులు లేకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వినియోగదారులు దరఖాస్తులో పూరించిన ప్రతి విషయాన్ని ఎంట్రీ చేయాలని అన్నారు,త్వరగా పూర్తి చేసి అర్హులకు పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి: కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో తెలంగాణ రజక సంగం ( సొసైటీ ) క్యాలెండర్‌ని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ రజక సంఘం సొసైటీ సభ్యులు చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలని, రజక సంఘం అభివృద్ధికి తన వంతు తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తానని, రజక సంగం కుటుంబ సభ్యుల పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు విద్యా, వైద్యం విషయంలో ఎటువంటి సహకారం అవసరమున్న తనని సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కొల్లూరి సాంబరాజు ప్రధాన కార్యదర్శి బి రాజు, కనకరాజు, మల్లేష్ సాయికిరణ్,రాకేష్, శ్రీనివాస్, రాజు,బాలరాజు మొదలగు వారు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
జనరల్
06
శుక్రవారం 12 జనవరి 2024

## ఏజెన్సీ గౌడులను షెడ్యూల్ ట్రైబల్‌గా గుర్తించాలి

**- ఎస్టి కుల సర్టిఫికెట్ ఇవ్వాలి**

**- కలెక్టర్ కలిసిన గౌడు సంఘ నాయకులు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** తెలంగాణా ఏజెన్సీలో అనాదిగా నివసిస్తున్న గౌడులను షెడ్యూల్ ట్రైబల్ లుగా రాజ్యాంగం లో పొందు పరిచారని చట్టాలు ప్రకారం తక్షణమే ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబల్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఏజెన్సీ గౌడు సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రియాంకని కలిసి వినతిపత్రం అంద జేసి సమస్యపై వివరించారు. తెలంగాణా పునరవిభజన చట్టం లో ఏజెన్సీ గౌడు ఎస్టి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యపై స్పందించి షెడ్యూల్ ట్రైబల్ సర్టిఫికెట్ ఇవ్వాలని నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడు సంఘ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్వర్లు, భరద్వాజ్ రాంబాబు, కందుల సుబ్బారావు, రావుల రవి, ముత్యం సాంబయ్య, పగలబోయినా శ్రీను, చేనుగొని రమేష్, జి.నాగరాజు, యాసరపు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు




**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో " శ్రీ వడ్డే ఓబన్న " జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వంటి వీరులను చూడలేదని అని కోనియాడరు.వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి %బా%. లక్ష్మన్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందారని కోనియాడరు. ఇంకను పాల్గొని ప్రసంగించిన వారు తెలంగాణ వడ్డెర సంఘ రాష్ట్ర జేఏసీ కన్వినర్ తురక వీరబాబు,ములుగు జిల్లా జేఏసీ సంఘ అద్యక్షులు అలకుంట్ల రమేష్ ,ములుగు జిల్లా సంఘ ఉపదక్షులు గొల్లెన సారంగపాణి, మల్లంపల్లి మండల అధక్షులు గొల్లెన సంతోష్ మరియు సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది. బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు రేణుక,మానస ,సరిత, జి.గోపాల్ చారి ,రత్నాకర్ ,గణేష్ నాలుగవ తరగతుల ఉద్యోగులు, విలేకరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో సిఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియపై పౌరసరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. సిఎంఆర్ ప్రక్రియ పై పౌర సరఫరాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఇంకనూ జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. పెండింగ్ ఉన్న మిల్లర్ల నుండి త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఇతర మిల్లులకు కేటాయింపు చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పౌర సరఫరాల అధికారి రుక్మిణి దేవి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ బాబు, పౌర సరఫరాల శాఖ నాయబ్ తహసీల్దార్లు, మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి ఆనంద్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.




## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయి కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు వారసులకు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య ఆదేశాల మేరకు గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్ నందు ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు ముఖా ముఖి నిర్వహించారు. ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు వారసులను ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారుల ఉద్యోగుల సాక్షుల సమక్షములో ముఖా ముఖి నిర్వహించి వారసుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖా ముఖి నిర్వహించిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందచేస్తామని తెలిపారు. ఈ ముఖా ముఖిలో ఉద్యోగం పొందే వారసులకు ఉద్యోగంలో చేరిన తరువాత ఎటువంటి నాగాలు చేయకుండా క్రమ శిక్షణతో కష్ట పడి పని చేస్తూ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఇంటర్నల్ పరీక్షలలో అర్హత సాధించి ఉన్నత స్థాయిలకు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావుతో పాటు ఏసిఎంఓ విక్టర్ వందనం, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డివైపిఎం బి.సుశీల్ కుమార్, ఎస్ఈ(ఈ అండ్ ఎం) ఎన్.నరేంద్ర కుమార్, డివైఎస్ఈ( సివిల్) రవి కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శైలజ, జూనియర్ ఆసిస్టంట్ సాయి స్వప్నిల్, సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల వారసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్...



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు మండల పెగడపల్లి గ్రామానికి చెందిన మీనుగు సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, గోవిందరావుపేట మండల తాతయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు పరామర్శించి వారి మృతికి నివాళులు అర్పించారు. అలాగే పార్వతి గారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్వతి గారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సేవలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలిని కోల్పోయిందని, వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ సీతక్క గారు ఉంటారని అన్నారు. అలాగే మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కనతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత నాయకులు పాల్గొన్నారు.

## చర్చనీయాంశంగా మారిన "సింగరేణి కాంప్లెక్స్ స్థలం" ఆక్రమణ

**- జరిగిన నిర్మాణాన్ని పరిశీలించిన సామాజిక కార్యకర్త - భూకబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలి - సింగరేణి కాళీ స్థలాలకు రక్షణ కల్పించాలి**

**- బానోత్ హరినాయక్ డిమాండ్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రైతు బజార్ మార్కెట్ ఏరియాలో సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించిన ఖాళీ స్థలం కబ్జాకు గురికావడంతో దీనిపై కొందరు సింగరేణి ఎస్టేట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఆక్రమణపై పలు దినపత్రికలో వరుస కథనాలు సైతం రావడం జరిగింది. ఈ కథనాలకు సామాజిక కార్యకర్త జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు బానోత్ హరి నాయక్ స్పందించి గురువారం సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్ వెనకాల ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతున్న నిర్మాణ కట్టుబడిని పరిశీలించారు. ఈ స్థలంపై ఒక రాజకీయ నాయకుడు భారీగా పైరవీలు సాగిస్తూ ఎలాగైనా స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాడని ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆస్తులకు ఎస్టేట్ అధికారులు రక్షణ కల్పించాలని కోరారు. పాత సింగరేణి కాంప్లెక్స్ ను ఆధునికరించి వ్యాపారస్తులకు మరుగుదొడ్లతోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని భానోత్ హరినాయక్ కోరారు.

## పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన కాకులమర్రి లక్ష్మణ్ బాబు, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి




**తెలంగాణ వీణ/ములుగు:** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న. మహబూబబాధ్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన బిఅర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు..జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ములుగు జిల్లా సీనియర్ నాయకులు ప్రదీప్ రావ్ ములుగు జిల్లా రైతు బంధు సమితి పల్లా బుచ్చయ్య జిల్లా సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ సర్పంచ్ దుర్గమ్ నారాయణ కావిరి సంతోష్ గోవిందరావు పేట %గ్రాజ% తుమ్మలా హరిబాబు ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కొగిలా మహేష్ కన్నాయిగూడెం మండల్ యూత్ సీనియర్ నాయకులు దుర్గం.రాజేష్ గోవిందారావుపేట మండల్ మడికొండ రమేష్ వాజెడు మండల్ లేగల రవి బీరపువ్వ అరవింద్ గోవిందారావుపేట %ంఙ% సెల్ అధ్యక్షులు హరిబాబు దర్శనాల సంజీవ చుక్కా గట్టయ్యా కర్రీ శ్యామ్ బాబు కుర్భానా పాల్గొన్నారు..

## దండోరాలో గల మెత్తిన సామాజిక ఉద్యమకారుడికి చిరు సన్మానం



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర పట్టణ కేంద్రంలోని పసర పట్టణ కేంద్రంలోని.... , మండల ప్రజా పరిషత్ చైర్మన్ సూడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర సాంబశివారెడ్డి గారి ఆధ్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగేబిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలోఅలాగేలారీ యూనియన్ ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు ఎడవెల్లి వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూమహాజననేత సామాజిక ఉద్యమాల అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్టు పార్టీకి ములుగు జిల్లా అధ్యక్షునిగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఎన్నికైన సందర్భంగా తమ్మునికి చిరు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. మీరు ఇలాగే సామాజిక ఉద్యమాల పట్ల దండోరా అధినేత నాయకత్వంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ జిల్లాలోని అణగారిపోయిన వర్గాల పక్షాన బడుగు బలహీనవర్గాల పక్షాన అమితంగా ప్రేమిస్తూ నీకు ఇచ్చిన పదవికి మించి జాతి కోసం జాతీయతర వర్గాల కోసం ప్రధాన భూమికగా వ్యవహరిస్తావని, నువ్వు ఇలాగే అత్యున్నత శిఖరాలకు అధిరోహిస్తావని అంచలంచలుగా ఎదుగుతూ దేశ, రాష్ట్ర లోనే మన గ్రామాన్ని ఉన్న చరిత్రను గ్రామనికి ఉన్న పేరును పరివాపిస్తావని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము తమ్ముడు. పసర గ్రామం అంటేనే ములుగు జిల్లాకు కేంద్ర బిందువుగా వ్యవహరిస్తుందంటే దాంట్లో అతిషయోక్తి లేదు గ్రామం పేరు నేడు పతాక స్థాయికి తీసుకుపోవడానికి సామాజిక ఉద్యమాల పట్ల మీ పాత్ర క్రియాశీలకమైనది సామాజిక ఉద్యమాల పట్ల ప్రధాన పాత్ర పోషిస్తూ జిల్లా లోని దళిత శ్రామిక వర్గాలకు నాయకత్వం గ్రామస్థాయి నుండి మండల స్థాయి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి,జిల్లా ఇంచార్జ్ స్థాయి నుండి......అణగారిన వర్గాల పక్షాన నిలుస్తున్న, సామాజిక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా వ్యవహరిస్తున్న లిలిమహాజన సోషలిస్టు పార్టీ కి నేడు ములుగు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు తమ్ముడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ కి మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను.నువ్వు ఇలాగే అత్యున్నత శిఖరాలకు అధిరోహిస్తావని, రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి,జాతీయస్థాయి వరకు చేరుతావని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం తమ్ముడు.... ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మెతుకు కృష్ణ కుమ్మరి సంఘం నాయకులు సాంబయ్య యం డీ ముసిబ్... తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాదారులపై చర్యలేవి

**- రైతు మార్కెట్ స్థలానికి దరఖాస్తు చేసుకున్న వారిపై చర్యలేవి..?**

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం పట్టణం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.12 కోట్ల విలువైన ప్రభుత్వ రైతు మార్కెట్ లోని 960 గజాల స్థలాన్ని జీవో నెంబర్ 76ను అడ్డుపెట్టుకొని అక్రమంగా దరఖాస్తు చేసుకున్న వారిపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయమై గురువారం కలెక్టర్ కార్యాలయ డిఆర్ఓ రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధి కలిసి రైతు మార్కెట్ స్థలాన్ని గాజులరాజం బస్తీ లోని ప్రభుత్వ స్థలాన్ని కాజేసెందుకు 25వ వార్డు కౌన్సిలర్ షాహీరా ఆమె భర్త యూసుఫ్,11వ వార్డు మాజీ కౌన్సిలర్ మోరే భాస్కర్ రావు అతని భార్య పార్వతి పేర్ల మీద రైతు మార్కెట్ స్థలానికి, 33వ వార్డు కౌన్సిలర్ భర్త రావి రాంబాబు గాజులరాజం బస్తీలో 311 గజాల ప్రభుత్వ స్థలానికి అక్రమ పద్దతిలో తప్పుడు ధృవపత్రలు సృష్టించి ఇంటి పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్న సదరు వ్యక్తులపై వారికి సహకరించిన వారిపై క్రిమనల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 76 ద్వారా ఇంటి పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తుల వివరాలను రెవెన్యూ కార్యాలయంలో వార్డుల వారీగా నోటీస్ బోర్డులో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, జెట్టి ఆనందరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌తో మైక్రాన్ కంపెనీ సిఈఓ భేటీ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సిఎం రేవంత్‌తో మైక్రాన్ కంపెనీ సిఈఓ భేటీ అయ్యారు. ప్రపంచంలోనే అతి పెద్ద మెమరీ చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ ప్రెసిడెంట్, సిఈఓ సంజయ్ మెహ్రోత్రా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో గురువారం సమావేశమయ్యారు. అమెరికా నుంచి ప్రత్యేకంగా సిఎం రేవంత్‌ను కలిసేందుకు వచ్చిన సంజయ్ మెహ్రోత్రా గురువారం సాయంత్రం సిఎం నివాసంలో ఆయన్ను కలుసుకున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని సిఈఓ సంతోషం వ్యక్తం చేశారు. మైక్రాన్ కంపెనీ ఆసక్తి చూపితే రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయ, సహకారాలను అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆయన భరోసా ఇచ్చారు. పరిశ్రమల స్థాపన, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని తన ఆకాంక్షను రేవంత్ వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన ఈ సంస్థ సెమీ కండక్టర్ల తయారీలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద కంపెనీ కాగా, మెమరీ చిప్ తయారు చేసే అతి పెద్ద సంస్థల్లో ఇది ఒకటిగా పేరుగాంచింది.







## బీబీఎల్‌లో తొలి మ్యాచ్.. హెలిక్యాప్టర్‌లో ఎంట్రీ ఇవ్వనున్న డేవిడ్ భాయ్

టెస్టులకు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ టీ20 లీగ్‌లో మెరవనున్నాడు. సొంత గడ్డపై జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో డేవిడ్ భాయ్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. బీబీఎల్‌లో ఈ డాషింగ్ బ్యాటర్ ఓ రేంజ్‌లో అడుగుపెట్టనున్నాడు. హాలీవుడ్ హీరో మాదిరిగా వార్నర్ హెలిక్యాప్టర్‌లో మైదానంలో దిగనున్నాడు. ఇంతకు కారణం తెలుసా..? జనవరి 12 శుక్రవారం సిడ్నీ సిక్సర్స్‌తో మ్యాచ రోజు రోజు ఉదయాన్నే హంటర్ హ్యాలీ ప్రాంతంలో వార్నర్ సోదరుడి పెండ్లి ఉంది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు హంటర్ వ్యాలీకి మధ్య 250 కిలోమీటర్ల దూరం. దాంతో, వివాహ వేడుక వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం వార్నర్ ప్రైవేట్ హెలిక్యాప్టర్‌లో సిడ్నీకి బయలుదేరనున్నాడు. ప్రేక్షకులను అనుమతించడానికి ముందే అతడు స్టేడియానికి చేరుకుంటాడని సీడ్నీ థండర్స్ ఓ ప్రకటనలో తెలిపింది.

# భారత్‌లో ఎన్నికలు.. శ్రీ లంకలో ఐపీఎల్..?

క్రికెట్ అభిమానులను 16 సీజన్లుగా అలరిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వచ్చే సీజన్ శ్రీలంకలో జరగనుందా..? మార్చి 22 (అధికారికంగా ప్రకటించలేదు) నుంచి మొదలవనున్న ఈ క్యాష్ రిచ్ లీగ్‌ను భారత్‌లో సాధారణ ఎన్నికల కారణంగా లంకకు తరలిస్తున్నారా..? ఇటీవల లంక క్రీడా శాఖ మంత్రి హరిన్ ఫెర్నాండో.. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) సెక్రటరీ జై షాతో సమావేశం అవడం ఈ అనుమానాలకు తావిస్తోంది. దేశంలో ఇప్పటికే సాధారణ ఎన్నికల ఫీవర్ మొదలుకాగా ఫిబ్రవరి లేదా మార్చిలో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సుమారు రెండునెలల పాటు సాగే ఈ ప్రక్రియలో ఐపీఎల్‌కు భద్రత కల్పించడం భద్రతాదళాలకు కత్తిమీద సాము వంటిదే. ఈ నేపథ్యంలో కొన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించేందుకు అవకాశమివ్వాలని, అందుకు తగిన ఏర్పాట్లు తాము చేస్తామని లంక క్రీడా మంత్రి.. జైషాతో చర్చించినట్టు తెలుస్తున్నది.జై షా ను కలిసిన ఫెర్నాండో కూడా ఇదే విషయాన్ని సుదీర్ఘంగా చర్చించారని.. ఆటగాళ్ల భద్రత, సౌకర్యాల వంటి విషయంలో లోటేమీ రాకుండా తాము చూసుకుంటామని భరోసా ఇచ్చినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మరి దీనిపై జై షా ఏం చెప్పారు..? లంకలో ఐపీఎల్ ఆడేందుకు బీసీసీఐ అంగీకరిస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.ఇదే విషయమై బీసీసీఐ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ 'సాధారణ ఎన్నికలు జరిగే సమయంలోనే ఐపీఎల్ కూడా నిర్వహించాల్సి వస్తుంది. ఒకవేళ ఏదైనా రాష్ట్రం తమ రాష్ట్రంలో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించినా (భద్రతా కారణాల దృష్ట్యా), అందుకు అనువైన పరిస్థితులు లేకున్నా మ్యాచ్‌ను ఇతర వేదికకు మారుస్తాం. లంకలో ఆడాలనేదానిపై మాత్రం ఇంకా ఎలాంటి చర్చ జరుగలేదు..' అని అన్నాడు.



## 'నాకు క్యాన్సర్ ఉంది.. ఏడాది బతుకుతానంతే' : ఇంగ్లండ్ మాజీ కోచ్

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ జట్టు మాజీ కోచ్ స్వెన్ గోరన్ ఎరిక్సన్ అభిమానులకు షాకింగ్ న్యూస్ చెప్పాడు. తనకు క్యాన్సర్ ఉందని, ఎక్కువ రోజులు బతకనని 75 ఏండ్ల ఎరిక్సన్ తెలిపాడు. దాంతో ఫ్యాన్స్ 'నిజమా?' అని ఆశ్చర్యపో తున్నారు. స్వీడన్‌కు చెందిన 'రేడియో 1'లో మాట్లిడిన ఎరిక్సన్.. 'నాకు జబ్బు చేసిందనే విషయం అందరికీ తెలుసు. అది క్యాన్సర్ అని వాళ్లకు తెలుసు. అయితే.. నిర్ధారించుకునేందుకు సమయం పట్టింది' అని తెలిపాడు.'నేను ఈమధ్య ఒక్కసారిగా కిందపడిపోయాను. అనంతరం టెస్టులు చేయించుకుంటే క్యాన్సర్ ఉందని వైద్యులు చెప్పారు. ఏడాది మాత్రమే బతికే అవకాశముందని చెప్పారు. ఆరోగ్యం సహకరించడం లేదనే కారణంతోనే జనంతో కలవడం మానేశాను. సాధ్యమైనన్ని రోజులు ఆ మహమ్మారితో పోరాడుతాను' అని వెల్లడించాడు.



## బ్యాట్ పట్టిన జొకో.. రాకెట్‌తో స్మిత్.. క్రికెట్ స్టేడియంగా మారిన టెన్నిస్ కోర్ట్



నొవాక్ జొకోవిచ్.. స్టీవ్ స్మిత్.. టెన్నిస్, క్రికెట్ గురించి తెలిసినవారికి ఈ రెండు పేర్లు సుపరిచితమే. టెన్నిస్‌లో వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్‌గా ఉన్న జొకోవిచ్.. ఆధునిక క్రికెటర్లలో బ్యాటింగ్ దిగ్గజంగా ప్రశంసలు అందుకుంటున్న స్టీవ్ స్మిత్‌లు ఒకే వేదిక పంచుకున్నారు. ఈ ఇద్దరూ కలిసి తమ రోల్స్‌ను మార్చుకున్నారు. స్మిత్ టెన్నిస్ రాకెట్ పట్టగా.. జొకోవిచ్ బ్యాట్ పట్టి తన క్రికెటింగ్ స్కిల్స్ చూపించాడు. త్వరలో గ్రాండ్‌గా మొదలుకాబోతున్న ఆస్ట్రేలియా ఓపెన్ ఇందుకు వేదికైంది.ప్రతి యేటా ఆరంభంలో జరిగే తొలి గ్రాండ్ స్లామ్ అయిన ఆస్ట్రేలియా ఓపెన్ ఆరంభానికి మూడు రోజుల ముందు జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో జొకోవిచ్, స్టీవ్ స్మిత్‌తో పాటు పలువురు స్టార్ టెన్నిస్ క్రీడాకారులు, అమెరికాకు చెందిన ప్రముఖ బాస్కెట్‌బాల్ ప్లేయర్ అలన్ విలియమ్స్ కూడా అభిమానులను అలరించారు. మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనాలో రాత్రి.. స్మిత్ రాకెట్ పట్టి జొకోతో టెన్నిస్ ఆడాడు. జొకో కూడా క్రికెట్ ఆడాడు. అయితే టెన్నిస్ రాకెట్‌ను ఆడటంతో మొనగాడు అయిన జొకో.. బ్యాట్ పట్టుకోవడానికి ఇబ్బందిపడ్డా, తర్వాత అదే రాకెట్‌తో బంతిని బలంగా బాదాడు. ఇందుకు సంబంధించిన వీడియోలను ఆస్ట్రేలియా ఓపెన్ తన ఎక్స్ (ట్విటర్) ఖాతా వేదికగా విడుదల చేసింది.

## అరుదైన రికార్డుపై కన్నేసిన హిట్‌మ్యాన్.. భారత్ గెలిస్తే టీ20 క్రికెట్‌లో చరిత్రే..!




సుమారు 14 నెలల తర్వాత అంతర్జాతీయ టీ20లలో రీఎంట్రీ ఇస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ.. అఫ్గానిస్తాన్‌తో మరికొద్దిసేపట్లో మొహాలీ (పంజాబ్) వేదికగా జరగాల్సి ఉన్న తొలి టీ20కి సిద్ధమవుతున్నాడు. హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్‌లకు గాయాలతో పాటు ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని సెలక్టర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని టీమ్‌లోకి తీసుకున్న విషయం తెలిసిందే. పొట్టి క్రికెట్‌లో ఇప్పటికే లెక్కలేనన్ని రికార్డులను తన పేరిట లిఖించుకున్న హిట్‌మ్యాన్.. నేడు అఫ్గాన్‌తో మ్యాచ్‌లో కూడా మరో అరుదైన ఘనతను అందుకోవడానికి సిద్ధమవుతున్నాడు. ఈ మ్యాచ్‌లో గనక భారత్ గెలిస్తే రోహిత్.. అంతర్జాతీయ స్థాయిలో ఒక జట్టు తరఫున వంద మ్యాచ్‌లలో గెలిచిన ఆటగాడిగా రికార్డులకెక్కుతాడు. 36 ఏండ్ల రోహిత్.. భారత్ తరఫున ఇప్పటివరకూ 99 మ్యాచ్‌లలో భాగస్వామిగా ఉన్నాడు. నేటి మ్యాచ్‌లోనూ గెలిస్తే రోహిత్ వంద మ్యాచ్‌లలో సభ్యుడిగా ఉన్న ప్లేయర్ అవుతాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో ఒక క్రికెటర్ ఇన్ని మ్యాచ్‌లలో గెలిచిన సందర్భాలు లేవు. పాకిస్తాన్ మాజీ బ్యాటర్ షోయభ్ మాలిక్.. 86 మ్యాచ్‌లలో గెలిచి రెండో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి.. 73 విజయాలలో భాగస్వామిగా ఉన్నాడు. పాకిస్తాన్ బ్యాటర్ మహ్మద్ హాఫీజ్‌తో పాటు అఫ్గానిస్తాన్ మాజీ సారథి మహ్మద్ నబీలు 70 విజయాలలో భాగస్వాములుగా ఉన్నారు.భారత్ తరఫున 99 విజయాలలో భాగస్వామిగా ఉన్న రోహిత్.. 99 మ్యాచ్‌లలో 3,039 పరుగులు చేశాడు. ఇందులో 25 అర్ధ సెంచరీలూ ఉన్నాయి. ఈ క్రమంలో రోహిత్ సగటు 37.98 కాగా స్ట్రైక్ రేట్ 142.60గా ఉంది. అంతర్జాతీయ టీ20లలో ఇప్పటివరకూ 148 మ్యాచ్‌లు ఆడి 140 ఇన్నింగ్స్‌లలో 3,853 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 29 అర్ధ సెంచరీలున్నాయి. అఫ్గాన్‌తో సిరీస్‌లో గనక రోహిత్ 147 పరుగులు చేస్తే టీ20లలో నాలుగు వేల పరుగులు సాధించిన రెండో బ్యాటర్ అవుతాడు. పొట్టి క్రికెట్‌లో విరాట్ కోహ్లి (4008) మాత్రమే ఈ మైలురాయిని దాటిన క్రికెటర్‌గా ఉన్నాడు.

# పారిస్ ఒలింపిక్స్‌కు బెర్త్ కన్ఫామ్ చేసుకున్న మరో భారత షూటర్



ఈ ఏడాది జులై-ఆగస్టు మధ్య పారిస్ వేదికగా జరుగబోయే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు మరో భారత షూటర్ బెర్త్ ఖాయం చేసుకుంది. యువ షూటర్ రిథమ్ సంగ్వాన్ భారత్ నుంచి పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనబోయే 16వ షూటర్‌గా నిలిచింది. జకర్తా వేదికగా జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో భాగంగా 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకం గెలవడంతో ఆమె ఒలింపిక్స్ బెర్త్‌ను కన్ఫమ్ చేసుకుంది. పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నుంచి ఇదివరకే 15 మంది షూటర్లు తమ బెర్తులను ఖాయం చేసుకున్న విషయం తెలిసిందే. 2021లో జపాన్ వేదికగా ముగిసిన టోక్యో ఒలింపిక్స్‌లో భారత్.. 15 మంది షూటర్లతో బరిలోకి దిగగా తాజాగా ఆ సంఖ్య 16కు చేరింది.హర్యానకు చెందిన 20 ఏండ్ల సంగ్వాన్.. గతేడాది హాంగ్జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడలలో భాగంగా 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణం నెగ్గింది. తాజాగా ఆసియా క్వాలిఫయర్స్‌లో మాత్రం సంగ్వాన్.. 28 పాయింట్లతో మూడో స్థానానికి పరిమితమైంది. చైనాకు చెందిన యంగ్ జిన్ 41 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకోగా.. కొరియాకు చెందిన కిమ్ యెజి 32 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇక ఆసియా క్వాలిఫయర్స్‌లో సంగ్వాన్‌కు ఇది మూడో పతకం. ఇంతకుముందు ఆమె సోమవారం ముగిసిన పది మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో ఇషాతో కలిసి గోల్డ్ మెడల్ గెలవగా.. 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అర్జున్ సింగ్‌తో కలిసి సిల్వర్ నెగ్గింది.

## ఆస్ట్రేలియా ఓపెన్‌కు అడుగు దూరంలో సుమిత్ నగాల్



మరో రెండు రోజుల్లో ఆస్ట్రేలియా వేదికగా ప్రారంభం కావాల్సి ఉన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించేందుకు దేశానికి చెందిన టెన్నిస్ క్రీడాకారుడు సుమిత్ నగాల్‌కు సువర్ణావకాశం. ఈ టోర్నీ ప్రారంభానికి ముందు జరుగుతున్న క్వాలిఫయర్స్ రౌండ్‌లో భాగంగా నగాల్.. గురువారం ముగిసిన రెండో రౌండ్‌లో 6-3, 6-2 తేడాతో ఆస్ట్రేలియాకే చెందిన ఎడ్వర్డ్ వింటర్‌పై గెలుపొందాడు. కెఐఎ ఎరీనా వేదికగా జరిగిన మ్యాచ్‌లో నగాల్.. గంటా నాలుగు నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో రెండు సెట్లలోనూ ఆధిపత్యం ప్రదర్శించి మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు.139వ ర్యాంకులో ఉన్న నగాల్.. మూడో రౌండ్‌లో స్లోవేకియాకు చెందిన అలెక్స్ మోల్కన్ తో ఢీకొనబోతున్నాడు. ఈ మ్యాచ్‌లో గనక నగాల్ గెలిస్తే అతడు ఆస్ట్రేలియా ఓపెన్ మెయిన్ రౌండ్‌కు అర్హత సాధిస్తాడు. నగాల్ తొలి మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన జెఫ్రీ బ్లాన్‌కనెక్స్‌పై గెలుపొందాడు. గతేడాది ఆస్ట్రేలియా ఓపెన్‌లో మెయిన్ రౌండ్‌కు క్వాలిఫై కాలేకపోయిన నగాల్.. ఒకవేళ రేపటి మ్యాచ్ గనక గెలిస్తే రెండోసారి ఈ టోర్నీలో పాల్గొననున్నాడు. నగాల్.. 2019, 2020లలో యూఎస్ ఓపెన్ ఆడాడు. 2021లో ఆస్ట్రేలియా ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. ఈనెల 14 (ఆదివారం) నుంచి ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల, మహిళల తొలి రౌండ్ పోటీలు మొదలుకానున్నాయి.

## క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడీ.. రెండో రౌండ్‌లోనే శ్రీకాంత్ ఔట్



కొత్త ఏడాదిలోనూ భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి ద్వయం అదరగొడుతోంది. నిరుడు ఆరు టైటిళ్లతో సంచలనం సృష్టించిన ఈ ద్వయం మలేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో విజృంభించింది. తొలి రౌండ్ నుంచి జోరు కొనసాగించిన భారత ద్వయం క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో రెండో సీడ్ సాత్విక్ - చిరాగ్ ఫ్రాన్స్‌కు చెందిన లూకస్ కొర్వీ, రొనన్ లాబర్‌పై విజయం సాధించింది. 21-11, 21-18తో చిత్తుగా ఓడించింది. తదుపరి పోరులో భారత జోడీ చైనాకు చెందిన హీ జీ టింగ్, రెన్ గ్జియాంగ్ యూతో తలపడనుంది.పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ అనూహ్యంగా రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. రెండో రౌండ్‌లో హాంకాంగ్ ఆటగాడు కా లాంగ్ అంగుస్ చేతిలో 13-21, 17-21తో ఓటమిపాలయ్యాడు. తొలి సెట్‌ను భారీ తేడాతో కోల్పోయిన శ్రీకాంత్ రెండో సెట్‌లో జోరు కొనసాగించాడు. కానీ, అంగుస్ దూకుడైన ఆటతో భారత షట్లర్‌కు చెక్ పెట్టాడు. ఇప్పటికే హెచ్ ఎస్ ప్రణయ్ వెనుదిరిగిన విషయం తెలిసిందే.

# అవును.. విరాట్ కోహ్లీ నా బావే: హీరోయిన్ రుహానీ



టీమిండియా స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ తనకు బావ అవుతాడని చెప్పి అందిరినీ అశ్చర్య పర్చింది హీరోయిన్ రుహానీ శర్మ. ప్రసుత్తం ఈ బ్యూటీ.. విక్టరీ వెంకటేశ్ నటించిన 'సైంధవ్' మూవీలో కీలక పాత్రలో నటించింది. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.ప్రమోసన్ లో భాగంగా రుహానీ శర్మ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ.. మీకు బావ అవుతాడు కాదా? అని ప్రశ్నించింది. దీనిక సమాధానం చెబుతూ.. అవును, కానీ ఇంత టాప్ సీక్రెట్ మీకెలా తెలిసింది అని అడిగారు. నిజానికి, అనుష్క శర్మ తనకు సిస్టర్ అవుతుందని, కోహ్లీ బావ అవుతారు. వాళిద్దరూ తనతో చాలా బాగా ఉంటారు. సింపుల్ గా ఉంటూ అందరితోనూ బాగా కలిసిపోతారు అంటూ చెప్పుకొచ్చింది.

# నయనతార సినిమాను చుట్టుముడుతున్న వివాదాలు.. మధ్యప్రదేశ్‌లో మరో కేసు నమోదు



లేడీ సూపర్‌స్టార్ నయనతార నటించిన అన్నపూరణి సినిమాపై వివాదాలు మరింత ముదురుతున్నాయి. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఈ సినిమా ఉందంటూ పలు హిందూ సంఘాలు చిత్రబృందంపై మండిపడుతున్నారు. వాళ్లపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేస్తున్నారు. ఇప్పటికే శివసేన మాజీ నేత రమేశ్ సోలంకి మహారాష్ట్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా.. తాజాగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోనూ కేసు నమోదయ్యింది. అన్నపూరణి సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన నయనతార, డైరెక్టర్ నీలేశ్ కృష్ణ, నిర్మాతలు జతిన్ సేథి, ఆర్ రవింద్రన్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ హెడ్ మోనికా షెర్గిల్‌పై జబల్‌పూర్‌లోని ఒంటి పీఎస్‌లో కేసు నమోదైంది. రాముడిని కించపరచడంతో పాటు లవ్ జిహాద్‌ను ప్రోత్సహించేలా సినిమా ఉందని హిందూ సేవా పరిషత్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు.అన్నపూరణి సినిమా గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన థియేటర్లలో రిలీజయ్యింది. సినిమా విడుదలైన తర్వాత 28 రోజుల్లోనే నెట్‌ఫ్లిక్స్‌లోనే స్ట్రీమింగ్‌కు వచ్చింది. థియేటర్‌లో పెద్దగా ఈ సినిమాను చూడకపోయినప్పటికీ.. ఓటీటీలో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే సినిమాను చూసిన పలు హిందూ సంఘాలు చిత్ర యూనిట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బజరంగ్ దళ్, హిందూ ఐటీ సెల్ ముంబైలో ఇప్పటికే ఓ కేసు కూడా పెట్టారు. అన్నపూరణి సినిమాకు వివాదాలు చుట్టుముడుతుండటంతో ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ అప్రమత్తమైంది. తమ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నుంచి ఈ సినిమాను డిలీట్ చేసింది. డిలీట్ అయిన ఈ చిత్రం ఇప్పుడు సింప్లీ సౌత్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది.

# దేవదాసు టు స్కంద.. డబుల్ ఇస్మార్ట్‌గా రామ్ 18 ఇయర్స్ జర్నీ

2006లో వచ్చిన దేవదాసు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై హీరోగా మెరిశాడు రామ్ పోతినేని. వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రామ్‌కు ఎంట్రీతోనే సూపర్ బ్రేక్ అందించింది. ఆ తర్వాత జగడం, రెడీ, కందిరీగ, మస్కా, ఒంగోలు గిత్త, నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ సినిమాలతో ఎనర్జిటిక్ హీరోగా ఫేం సంపాదించుకున్నాడు. పూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌తో ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టాడు. ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ సినిమాతో బిజీగా ఉన్నాడు.గతేడాది స్కంద సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన రామ్ తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో 18 సంవత్సరాలు సక్సెస్‌ఫుల్ జర్నీని పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా అభిమానులు, మూవీ లవర్స్ రామ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఎనర్జిటిక్ స్టార్ సినిమా ప్రయాణాన్ని తెలియజేస్తూ.. అభిమానులు ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను రామ్‌తో లాంఛ్ చేయించారు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రామ్ మరిన్ని సినిమాలతో వినోదాన్ని అందిస్తూ తన జర్నీ కొనసాగించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది. రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని గన్స్ మధ్య స్టైలిష్‌గా ఉన్న డబుల్ ఇస్మార్ట్ లుక్‌ను విడుదల చేయగా.. ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. డబుల్ ఇస్మార్ట్ మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది. రామ్ మరోవైపు పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో కూడా ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ చిత్రంలో సప్త సాగరాలు ధాటి ఫేం రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా మెరువబోతుందని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# 'వ్యూహం' సినిమా విడుదలపై తీర్పు రిజర్వ్



రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తయారైన 'వ్యూహం' సినిమా విడుదలపై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ కేసులో వాదోపవాదాలు ముగిశాయి. తీర్పును హైకోర్టు శుక్రవారం వెలువరిస్తుంది. 'వ్యూహం' సినిమాకు సిబిఎఫ్ సీ జారీ చేసిన సర్టిఫికెట్ ను నిలిపివేస్తూ గతంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులను తొలగించాలని కోరుతూ వ్యూహం నిర్మాత హైకోర్టులో కేసు వేశారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ప్రభావం ఉంటుందని హైకోర్టు భావించిన పక్షంలో, తెలంగాణాలోనైనా సినిమా రిలీజ్ కు అనుమతి ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును కించపరిచేలా ఈ మూవీని రూపొందించారని ఆరోపిస్తూ, సినిమా ప్రదర్శనకు ఇచ్చిన సిబిఎఫ్ సీ ధ్రువీకరణను రద్దు చేయాలని కోరుతూ నారా లోకేశ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.

# అశోక్ గల్లా 'దేవకీ నందన వాసుదేవ' టీజర్ రిలీజ్..




సూపర్ స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా నటిస్తున్నరెండో సినిమా టీజర్ విడులైంది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి 'దేవకీ నందన వాసుదేవ' అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. బుధవారం టైటిల్ తోపాటు టీజర్ ను కూడా రిలీజ్ చేశారు. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్న ఈసినిమకు అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. అశోక్ సరసన మనస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. సోమినేని బాలకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ కథ, సాయిమాధవ్ బుర్రా మాటలు అందించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.

# గుంటూరు కారం మేకింగ్ మూవీ అదుర్స్!

మహేశ్ బాబు– త్రివిక్రమ్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' మూవీ అభిమానుల్లో అంచనాలు పెంచుతోంది. ఖలేజీ, అతడు తరహాల్లోనే ఈ మూవీ కూడా బ్లాక్ బస్టర్ అవుతుందని వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మహేశ్ బాబు పక్కన శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కూడా పూర్తి చేసుకుని జనవరి 12న రిలీజ్ కు సిద్ధమవుతున్న ఈ మూవీకి సంబంధించిన మేకింగ్ వీడియోను చిత్ర నిర్మాతలు రిలీజ్ చేశారు. ఇప్పుడిది నెట్టింట తెగ వైరల్ అవుతోంది.




# మరోసారి మంచి మనసు చాటుకున్న లారెన్స్..

రాఘవ లారెన్స్.. తన డ్యాన్స్ లు, నటనతో మెప్పిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. అంతేకాదు..పేద ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే వారిలో లారెన్స్ ముందు వరుసలో ఉంటారు. ఆయన పేదలను ఆదుకునేందుకు ఓ సంస్థనే నడుపుతున్నారు. తాజాగా లారెన్స్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. ఇటీవల నారోగ్యం కారణంగా తమిళ సీనియర్ హీరో కెప్టెన్ విజయ్‌కాంత్ మరణించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో లారెన్స్.. విజయ్‌కాంత్ సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లారెన్స్.. విజయ్ కాంత్ మీదున్న ప్రేమను చాటుకున్నారు. విజయ్‌కాంత్ మొదటి కుమారుడు షణ్ముగ పాండియన్ చేసే నెక్స్ట్ సినిమాలో నేను కూడా నటిస్తానని.. కుదిరితే దర్శకులు మల్టీస్టారర్ కాన్సెప్ట్‌తో రండి.. ఇద్దరం కలిసి నటిస్తామని, కెప్టెన్ రెండో కుమారుడు విజయ ప్రభాకరన్ రాజకీయాల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలుపుతూ సోషల్ మీడియాలో వీడియో షేర్ చేశారు. దీంతో లారెన్స్ మంచి మనసును మెచ్చుకుంటూ విజయ్‌కాంత్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# లావణ్య త్రిపాఠి 'మిస్ పర్ఫెక్ట్' టీజర్ విడుదల..



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను పెళ్లి చేసుకున్న హీరోయిన్ లావణ్య త్రిపాఠి ప్రస్తుతం పలు వెబ్ సిరీస్ లతో బిజీ అయిపోయింది. అందులో ఒకటి 'మిస్ పర్ఫెక్ట్'. ఈ వెబ్ సిరీస్‌తో చాలా గ్యాప్ తర్వాత లావణ్య ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ టీజర్ విడుదల అయ్యింది.అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ వెబ్ సిరీస్‌కు విశ్వక్ కే ఖండేరావ్ దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేమ్ అభిజీత్, అభిజ్ఞ, హర్షవర్ధన్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న 'మిస్ పర్ఫెక్ట్ త్వరలోనే డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానుంది.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written